సుబ్బారావు అప్పటికే బెదురుతోనే ఆఫర్ చేసిన సిగరెట్ తీసుకున్నాడు. పాపం పర్మిషన్ కోసం విజయ వైపు చూచినప్పుడు విజయ ధ్యాస యిటు లేక పోవడంతో తీసుకోక తప్పలేదు. ముందు "నో థాంక్స్"తో సరిపుచ్చుదామంటే కుదరలేదు. సిగిరెట్ త్రాగే వాళ్ళతో ఇదో బాధ. వాళ్ళు త్రాగటం గాక అవతల త్రాగుతుంటే, ముఖ్యంగా అలవాటులేని వాళ్ళు, త్రాగుతుంటే చూద్దామని సరదా పడతారు. "ఫరవాలేదమ్మా బాబ్జీ .. కంపెనీ కోసం ఒక సిగిరెట్ కాలిస్తే మీ ఆవిడ ఏమందుగాని త్రాగమని రంజితం కూడ బలవంతం చేస్తుంటే, జిహ్వా చాపల్యం చంపుకోలేక తీసుకున్నాడు. సుబ్బారావుకు సిగిరెట్లు అలవాటు లేదని కాదు. ఉండేది. పూర్వ ప్రణయంలో "ఆ పిల్లకోసం ఏదయినా త్యాగం చెయ్యొచ్చు" అని చెప్పిన వాడు "సిగిరెట్లు" తప్ప అని చెప్పటం మరిచిపోవటం వలన సుబ్బారావు ఈనాడు సిగిరెట్ల కోసం మొఖం వాచిపోయాడు సుబ్బారావు. విజయను చేసుకున్నందుకు సిగిరెట్లు కాల్చేవాళ్ళని ఎవరిని చూసినా తనస్వయంకృతాపరాధానికి ఒక నిమిషం మౌనం పాటిస్తూ లిని నిర్భుంచుకుంటాడు.

ఆ క్రితంరోజు "విజయా. విజయా! రేపు రంజితం వాళ్ళింట్లో పార్టీకి వెళ్ళాలి. నేను సిగిరెట్లు తీసుకోనులే!" ఫోంచేసాక నాలుగు స్ట్రింగ్ పిప్పరమెంట్లు నోట్లో వేసుకుంటూ అన్నాడు సుబ్బారావు.

విజయ పెదిమల చివర చిన్న వంపు తిరిగింది. ఆ తరువాత వంటింటి వైపు తిరిగింది. (వంపుగాదు విజయని మనవి) మరురోజు సాయంత్రం సుబ్బారావు స్కూటర్ విజయ సహితం రంజితం వాళ్ళింటి వైపు తిరిగింది.

ఇంట్లో తనను చూడగనే "ఒరేయ్ సుబ్బిగా! నీ పెళ్ళి చూడందే యీ ముసలి ప్రాణం పోదురా! త్వరగా ఒహింటి వాడివిగారా!" అని లేని ఓపిక తెచ్చుకుని పోరే నాయనమ్మ పోరు పడలేక పెళ్ళిచూపుల ఉద్యమం ప్రారంభించాడు. చూసి, చూసి ఇంకా చూసి "ఇంక నే చూడను .. చూడలేను. నేను పెళ్ళి చేసుకోను. ఈ ఆంధ్రదేశంలో నాకు తగ్గ అమ్మాయే లేదని" తన అభిప్రాయం నాయనమ్మ ముందు ప్రకాశంగా వెలిబుచ్చే సమయంలో ఎప్పుడో పట్టుకున్న వేలు

# మేడ్ ఫర్ ఈచ్ అదర్

(2)

విడిచేసిన మేనమామ అవధానిగారు ఉంపటం తటస్థించింది.

వచ్చే అవధాని ఒక్కరూ రాకుండా తన వెంట ఒకమ్మాయి... ఒకందమైన అమ్మాయి ఫోటో కూడా తెచ్చారు. అది చూసి అంతకు ముందు అలవాటు ప్రకారం పెదిమ విరిచేసుకొని, తన గదిలోకి వెళ్ళి అప్పటిదాకా భద్రంగా ఫొటో ఫ్రేములో వున్న దేవుడి బొమ్మ తీసేసి ఆ పూబంతి ఫోటో పెట్టేదాక సిగిరెట్టు వెలిగించలేదు. ఎదురుగా కుర్చీలో కూర్చుని సిగిరెట్ పొగలోంచి ఆ అమ్మాయి ఫోటో కేసి బడుతున్న సిగిరెట్ పెట్టె తీయబోయి ఎదురుగా మేనమామ ఉన్నాడని గుర్తొచ్చి ఆ ప్రయత్నం మానుకుంటూ ఎదురుగా మరో సోఫాలో కూర్చున్న ఆ అమ్మాయి వైపు చూడటం, ఆ చిన్నదాని కళ్ళలోని "చురుకు" చురుక్కుమని తగలటానికి ఎక్కువ సేపు పట్టలేదు.

"అమ్మాయిని ప్రశ్నలడుగుతావా ఏమయినా?" అని కాబోయే మామగారయిన మూర్తిగారి మాటలకు ఈ లోకంలోకి వచ్చిన సుబ్బారావు "ఏమీ

# 'మజుందార్'

చూసినప్పటినుంచి సుబ్బారావుకు దిగులు పట్టుకుంది. ఆ ఎలాగుంటేనేం వస్తుందో లేదోనని. పెళ్ళి చూపుల నాడు మొదటిసారిగా చూసినప్పుడు ఆ దిగులు మరీ ఎక్కువయింది. ఎత్తుగా అందంగా యించక్క ధర్మేంధర్‌లా వున్న సుబ్బారావుకు కూడా "టాకీ ముక్కుకు దొండపండు" లాటి సామెతలు అర్జంటుగా గుర్తు రాసాగాయి.

ఆ సజీవ శిల్పాన్ని చూస్తూనే తిన్న "షాక్" నుంచి తేరుకోవటానికి "సైట్" ప్యాంటులోంచి పైకి కన లేదన్నట్లు" తల అడ్డంగా ఊపాడు. అసలు సుబ్బారావు మనసూ మెదడూ పని చెయ్యటం మానేసి చాలా సేపయింది. అలా ఎంతసేపు తల ఊపుతుండేవాడో గాని అవధానిగారు "నీపేరేమిటమ్మా" అనటంతో ఉలిక్కిపడి తల ఊపటం మాని చెవులు రిక్కించాడు.

ఆ అమ్మాయి పేరు "సయిరాబానో" "పెటాఫయా" నో అయి వుంటుందని సుబ్బారావు మొదటినుంచి అనుమానిస్తున్నాడు. కాని ఆ అమ్మాయి మెల్లగా వీణ మీటినట్లు సన్నగా సిగి




రెట్ పెదిమల మధ్య పెట్టుకున్నంత మెత్తగా "జయ" అంది.

"అబద్ధం" సుబ్బారావు అనబోయి వూరుకున్నాడు.

"ఏం చదివారు ?"

విజయను చూడటంలోనే భారీగా నిమగ్నుడయిన సుబ్బారావు ఆ ప్రశ్న ఎవరు ఎవరిని వేసారో తెలియక గభుక్కున "యమ్మెస్సీ" అనేశాడు.

తన మాట పూర్తి గకుండానే విజయ కూడ "బి. ఏ, నండీ!" అనటంతో తనకిప్పుడు యికిలించే తప్ప మరో

మార్గం లేదని నన్నగా ఆ తరువాత అవధానిగారి ఆ స్వరంతో పెద్దగా హి హి హి .. అన్నాడు.

"ఇంకేమంటావు అడగవలసింది వుందా?"

సుబ్బారావు తల అడ్డంగా .. ఊహుం ఊపే ప్రయత్నం విజయ నోటినుంచి "వుంది" అని వచ్చిన మాటతో కుంటు పడ్డది.

విజయ ఆ మాట అనగానే సుబ్బారావు గుమ్మం వైపు. తరువాత రేడియో వైపు ఆ తరువాత గదిలో వాళ్ళవైపు చూసి ఆ మాట అన్నదెవరోగాదు అచ్చంగా విజయేనని తట్టటంలో గత్యంతరం లేక సంబర పడిపోయాడు.

"వారితో ఒక్క అయిదు నిముషాలు విడిగా మాట్లాడాలి" అంది తండ్రి వైపు చూస్తూ. ఆ తండ్రి అవధానిగారి వైపు, అవధానిగారు ఆ తండ్రి వైపు, ఇద్దరు కలిసి సుబ్బారావు వైపు చివరికి సుబ్బారావును గూడ కలుపుకొని విజయవైపు చూసారు.

"ఏదన్నా అభ్యంతరమా?"

"ఎవరికి? నాకా! అభ్యంతరమా. నాకా. ఎందుకు? నాకెందుకు అభ్యంతరం? భలేవారే .. ఇందులో అభ్యంతరానికేముంది? దానికేముంది. హి హి హి భలేవారుమీరు. అసలభ్యంతరం ..."

తన రికార్డు ఆపి చూసేసరికి గదిలో తనూ విజయా తప్ప మరెవరూ లేరని గుర్తొచ్చింది.

"సుబ్బారావుగారూ! నేను మీకు నచ్చానా?"

ఇలా ఏ కథలోనో చదవడం తప్పితే నిజ జీవితంలో తటస్థపడుతుందని తోచని సుబ్బారావు వెంటనే జవాబివ్వటానికి ఏం తోచలేదు.

"మీకేమిష్టం?" విజయ ప్రశ్నించింది, నన్నగా నవ్వుతూ.

"ఇడ్లీ .... బంగాళాదుంపకూర .... సయిరాబాను సినిమాలు .... డినయిస్ రాబిన్స్ నవలలూ మరేమో...మరేమో .సిగరె ..." మాట పూర్తి చేయకుండానే అంతవరకు సిగరెట్ వెలిగించి అప్పటికే గంటయిందని గుర్తొచ్చి గబుక్కున జేబులోంచి "విల్స్" ప్యాకెట్టు తీసి సిగరెట్ పెదాలమధ్య యిరికించి వెలిగించుకునే ముందు "మీ కభ్యంతరం లేకపోతే ." అన్నాడు తనకూ బోలెడు "మానర్స్" తెలుసని విజయకు తెలియాలని.

"ఉంది ." తడిమని వచ్చిన జవాబుకు ఏం అనాలో తోచక "మీది భలే సెన్సాఫ్ హ్యూమరండీ?" అన్నాడు.

"కాదు నిజంగానే నాకు సిగరెట్టంటే అసహ్యం?" అంది సీరియస్‌గా. సుబ్బారావుకు మౌనమే శరణ్యమయింది.

"రోజుకు మీరెన్ని కాలుస్తారు?"

"నాలుగో, అయిదో ?"

"సిగరెట్లేనా ?"

"కాదు పెట్టెలు"

"ఆఁ మీకో విషయం చెబుదామనే మీతో మాట్లాడాలని అన్నాను. మీకీ అలవాటుందని యిందాకే అనుమానించాను. మీకు తెలియందేముంది ? ... టీబీ .. కేన్సర్ లాటి జబ్బులు సిగరెట్లు త్రాగటంవలనే వస్తాయని తెలీదూ?.."

"అవుననుకోండి. కాని ఎన్నాళ్ళ నుంచో వున్న అలవాటుగదా ?"

"ట్రై చేస్తే పోదంటారా ?"

"పోదు" అనబోయి మానేశాడు.

"ఇంతకీ సిగరెట్లలో ఏం వుంటుందని అంత యిష్టం ?"

"పొగాకు" అనలేదుగాని సుబ్బారావు వుద్దేశంలో మరేదో మధురమైన వస్తువుతో కలసి పొగాకుంటుందని దృఢవిశ్వాసం.

"అన్ని ప్రశ్నలూ నేనే అడుగుతున్నాను. మీరేమి అడగటంలేదు నాకిష్టమయిన వేమిటో అడగనేలేదు ముఖ్యంగా !" అంది విజయ.

"మరేనండి" అన్నాడు అదేమిటో చెప్పమనే ధోరణిలో.

"నాకు మీకిష్టమయినవన్నీ ఇష్టమే ? సిగరెట్లు తప్ప . అవంటే నాకు ఎలర్జీ."

"అలాగా ? అవునులెండి....మన వైపు ఆడపిల్లలు తాగటం అంత బాగోదుకూడా" అన్నాడు విట్టీ ధోరణిలో. జోకు పేలకయి కూర్చోపోవటం సుబ్బారావు అదృష్టం. ఒక నిముషం అయ్యాక విజయ అంది మళ్ళీ.

"మీరు నాకు నచ్చారు నేను కూడ మీకు నచ్చానుగదూ ?"

సుబ్బారావు తలూపాడు.

"అయితే సిగరెట్లు తాగనని మాటిస్తేనే మన పెళ్ళవుతుంది. ఏం మాటివ్వగలరా?" అంది చేయిముందుకు చాపుతూ.

అంత అందంగా మెత్తగా వున్న ఆ అరచేతిలో వెంటనే చేయి వేయాలన్న కోరిక బలవంతంగా చంపుకున్నాడు.

"చూడండి మీలా .. యింత చిన్న విషయానికి అప్సెట్" అన్నాడు నానుస్తూ పట్టు వీడని విక్రమార్కుడిలా.

"ఇందులో బలవంతం ఏంలేదండి! మీకిష్టం లేకపోతే ...." సోఫాలోంచి లేవబోతూ అంది విజయ.

"ఆఁ....ఆఁ....లేవకండి—ప్లీజ్" అన్నాడు గాబరాగా ఏదో కొంప మునిగిపోతున్నట్లు.

సుబ్బారావు కళ్ళముందు తెలుగు సినిమాల్లోలా మరో ఇద్దరు సుబ్బారావులు ప్రత్యక్షమయ్యారు.

"వద్దు సుబ్బారావు....ఒకమ్మాయి కోసం ...ఆఫ్టరాల్ ఒకమ్మాయికోసం సిగరెట్....నీ ప్రియమయిన .... సిగ

రెట్ త్యాగం చేస్తావా ?" వద్దు అంది ఒక సుబ్బారావు.

"ముద్దబంతిలాటి ఆడపిల్ల కోసం అప్రాల్ సిగరెట్ త్యాగం చేయ లేవా ? ఆలోచించుకో ఏది ముఖ్యమో ?" అంది రెండో సుబ్బారావు.

"సిగరెట్ కోసం .... ఎంత దానా యింత త్యాగమా ? చేతులు కాలాక లాభం లేదు" హెచ్చరించింది మొ. సు.

"అందమైన ఆడపిల్ల నీ జట్టు నుంటానంటే సిగరెట్టేమిటి సుబ్బారావ్, ప్రాణాలే ఇచ్చేయొచ్చునే!" అంది రెం. సు.

"నీకు మతిమసుపా ? లేక అసలు లేదా ?" "స్మోకింగ్ సుబ్బారావ్ స్టయిల్" స్థాపించావే ? అది తాగితే ఎంత చురుకుదనం? ఎంత ఉషారు? ఎవరికో అయిష్టమని నీ యిష్టానికి నీళ్ళొదులు కుంటావా ? వద్దు .." అంది మొ.సు.

"చూసు సుబ్బారావ్ ? జీవితం నూరేళ్ళపంటట. మొరార్జీలు దేశంలో ఒక్కరేగాదు, చాలామంది వున్నారు. సిగరెట్లలాటి వస్తువుల మీద టాక్సులు ఎక్కువవుతాయేగాని తగ్గవు. పైగా విజయ చెప్పినట్లు రోగాలుకూడ రావొచ్చు. ఏడు మల్లెపూల బరువయిన పడుచు "నీవు నాకు నచ్చావ్" అని చెప్పిన సిగరెట్లకోసం యిదవుతున్నావంటే . వివేకాన్ని కోల్పోవు కు. ఊఁ ..ధైర్యంగా చేతిలో చేయి వేసెయ్. తొందరగా.... ఊఁ.." రెం.సు. మాటలు కాకుండనే మొ.సు. రెం. సు.లో కలిసి రెండుకలిసి అసలు సుబ్బారావులో కలిసి పోవటమేమిటి. సుబ్బారావు చేయి గబుక్కున వీలయినంతఆవేశంగా విజయ అరచేతిమీద పడటమేమిటి-అన్నీ సెకన్లమీద జరిగి పోయాయి. అదే "ప్రామిస్" పెళ్ళయ్యాక కూడ పిరియాడికల్‌గా రెన్యువల్ చేయటం జరిగాయి.

సుబ్బారావు సిగరెట్లు మానినప్పటి నుంచి మనిషి ఎంతో మారిపోయాడు. విజయ సలహా ప్రకారం స్ప్రింగ్ పిప్పరమెంట్లు అలవాటు చేసుకున్నాడు. కాని "సిగరెట్లు తాగిన నోటికి స్ప్రింగ్ పిప్పరమెంట్లు సాటా ?" అన్న సామెతలోలా... నరకం ఫీలయాడు. ఉషారు చచ్చి పోయింది. ఏదో పోగొట్టుకున్న వాడిలా అయిపోయిన సుబ్బారావును చూసిన విజయ గుండె ముందు జాలి పడటం ప్రారంభించి, పరిమిలా గట్టి పడటం ప్రారంభించింది. సిగరెట్లను ఎంత దూరంగా వుంచాడో అది మన సుప అంత దగ్గరయాయి. వచ్చే కలలన్నీ సిగరెట్లు త్రాగుతున్నట్లే వచ్చేవి. సిగరెట్ త్రాగాలనే కోరిక కాల్చి వేస్తున్నది. అందుకే

రంజితం ఆఫర్ చేయగనే కొంత బెట్టు చేసినా, విజయ ప్లస్ తన ప్రామిస్ కళ్ళముందు మెదిలినా, జిహ్వా

చాపల్యం చంపుకోలేక....ఆ సిగరెట్ వెలిగించి అల్లా పొగవదులుతూ విజయ వైపు చూసాడు. ఎవరితోనో మాట్లాడుతున్న విజయ కళ్ళు కూడ సుబ్బారావువైపు తిరగటం .... విజయ కళ్ళు ఎర్రబడటం ... సుబ్బారావు మనసు చల్లబడటం జరిగాయి. గబుక్కున సిగరెట్ తీసి ఆష్ట్రేలో పడేద్దామనుకున్నా. ఆత్మాభిమానంలోంచి బయట పడటం ఇష్టంలేక "అయామ్ డోంట్ కేర్" లా నిల్చొని తాగాడు. విజయ కోపంగా చూసినా పెదాల చివర అంటీ అంటనట్లు నవ్వుకూడా.. చిక్కని చక్కని పొగ వదులుతూ . చాలా స్టయిలిష్‌గా సిగరెట్ తాగుతున్న తన ప్రియ వల్లభుని మనసులో అభినందించకుండా వుండలేకపోయింది. కాగా ? ఈ వయసులో ఇంత చాతుర్యం వుందేమా ? అని అనుకుంటుండగా పోయిన పెన్నిధేదో దొరికినట్లు రేపటినుంచి గ్యారంటీగా దొరకని వస్తువేదో లభ్యమైనట్లు సిగరెట్‌మీద సిగరెట్ తగలేస్తున్నాడు సుబ్బారావు.

దాని "ఎఫెక్టు" వెంటనే కనపడ్డది. విజయ - సుబ్బారావులు కలసిరానట్లు ఎవరి దోవన వాళ్ళు వెళ్ళిపోయారు. సుబ్బారావును స్కూటర్ వెనుకసీటు వెక్కిరించింది. పైసంఘటన మొదలు ఇద్దరూ మాటలు తగ్గించారు. అసలు మాట్లాడితే..మాట్లాడుకోవటం మానేశారు. ఎదురుపడితే శత్రువుల్లాగా చూసుకోవటం ... ప్రక్కకు తిరిగిపోవటం ...కలసి భోంచేయకపోవటం వగైరాలన్నీ జరుగుతున్నాయి.

అప్పటికీసుబ్బారావు అహం చంపుకొని ఒకరోజు సాయంత్రం వేళ "పిప్పర్‌మెంట్లు నిండుకున్నాయి లాగుందే!" అని పలకరించాడు. విజయ మారుమాట్లాడకుండా డ్రాయర్ సొరుగుతెరచి "విల్స్" పెట్టె సుబ్బారావు చేతిలో పెట్టి గదిలోకి వెళ్ళిపోయింది. సుబ్బారావు ఆ షాకునుంచి తేరుకోకముందే విజయ సూట్‌కేసు చేత్తో పట్టుకొని బయటకు వచ్చింది. "ఇంటి తాళంచెవులు పై సొరుగులో వున్నాయి. మీకు కావలసిన సిగరెట్ పెట్టెలు కూడా క్రింద సొరుగులో వున్నాయి...మనస్ఫూర్తిగా సిగరెట్లు మానేసినరోజే ." మాట పూర్తిచేయకుండా . అప్పగింతలులా చెప్పిబయటకు కదలటం . ఆ కదలటం కదలటం .... గుంటూరులో "బస్" దిగి బ్రాడీపేటలో తమింటికి వెళ్ళేదాక ఆగలేదు.

•

తన యింట్లో కూర్చుని సుబ్బారావు చేత సిగరెట్లు ఎలా మాన్పించాలా అని ఆలోచిస్తున్న సమయానికి .... సరిగ్గా సుబ్బారావు హైదరాబాదులో రంజితంతోసహా అతని డిస్పెన్సింగ్ రూంలో కూర్చుని సిగరెట్లు విజయ, విజయ సిగిరెట్ల గురించే ఆలోచిస్తున్నాడు.

ఒకానొక సాయంత్రం వేళదగ్గరిలో వెన్నగుడికి వెళ్ళి సుబ్బారావును విడిచి వుండలేని విజయ "ఓ దేవుడా! నా సుబ్బారావుచేత సిగరెట్లు మాన్పించి నా దగ్గరకు పంపవూ!" అని ప్రార్థించి యింటి కొచ్చేసరికి యింటిలో వాతావరణం అంతా బరువుగా కనపడ్డది. ఎవరి ముఖంలోను కళలేదు.

"తొందరగా గుడ్డలు సర్దుకోమ్మా!" అన్నారు విజయవాళ్ళ నాన్నగారు. ఎందుకో అర్థంకాక "రోయిరా సూటుకేసులో గుడ్డలు సర్దాని" అన్నయ్య వెళ్ళి చూపులురా?" అంది సూటుకేసు రిక్షాలో పెడుతూ. ఎవరూ మాట్లాడలేదు. అందరి ముఖాల్లోనూ విచారం తొంగిచూస్తున్నది.

"నాయనమ్మ బాగుందా?" అడిగింది స్టేషన్ లో. సమాధానంగా విజయ చేతిలో ఓ గులాబి రంగు కాగితం పెట్టాడు మూర్తిగారు.

"ఏం బాధపడకమ్మా! దేవుడు చల్లగా చూస్తాడు!" అంటున్న మూర్తిగారివైపుకి అర్థంకానట్లు చూసింది విజయ.

•

గాంధీ హాస్పిటల్లో "ఆర్థోపెడిక్" వార్డులో స్పెషల్ రూంలో ఒంటనిండా బాండేజీ కట్లతో కనపడ్డ సుబ్బారావును చూసాక విజయకు దుఃఖం ఆగింది కాదు. "ఏమండీ!" అంటూ సుబ్బారావుమీద పడబోయి తమాయించుకుంది. సుబ్బారావు రంజితం యిచ్చిన ఇంజక్షన్‌కు లేస్తూ "సినిమాటిక్‌గా నేనెక్కడున్నాను?" అనలేదుగాని "వచ్చావా విజయా!" అన్నాడు నీరసంగా.

"మీ విజయేనండి! వచ్చానండి!" అంది కళ్ళు తుడుచుకుంటూ.

"నేను సిగరెట్లు త్రాగటంలేదు విజయా! నిజంగా త్రాగటం లేదు. నన్ను నమ్మవూ!" అంటున్న సుబ్బారావుని చూస్తే గొంతులో గుండె అడ్డంపడి విజయ కళ్ళల్లోంచి నీళ్లు జలజలా రాలాయి.

"చూడండి విజయగారూ! మరేం బాధపడకండి ... త్వరగానే కోలుకుంటాడు. అదృష్ట వశాత్తు పెద్ద దెబ్బలేం తగలేదు. అతనికి ప్రశాంతి చాలా అవసరం .. డిస్టర్బ్ చేయకండి. వాడు మాట్లాడినా వాదోహాటికమయిన "కోమా స్టేట్" లో వున్నాడు" అన్నాడురంజితం....డాక్టర్ రంజితం.

డాక్టర్‌గారూ! అసలెలా?....ఏమిటిలా ... ఎందుకిలా?" ఎలా అడగాలో తెలియక సతమతమవుతున్న మూర్తిగారిని చూస్తూ అన్నాడు రంజితం.

"మొన్నరాత్రి "రహత్" లో ఇంగ్లీష్ పిక్చరేదో చూసి వచ్చాం. నన్ను మా యింటి దగ్గర డ్రాప్ చేసి వెళ్ళటం తెలుసు. ఆ తరువాత హాస్పిటల్లోనే చూడటం యీ స్థితిలో .... లక్కీగా

పెద్ద దెబ్బలేం తగల్లేదు .... ప్రాక్చరయిన చేతులు త్వరగా నయమవుతాయి. ఏం పర్లేగాదండి . కాని"

"ఏమిటి డాక్టర్‌గారూ చెప్పండి.... కాని "

"కాని వాడు మానసికంగా ఏకో పర్రీ అవుతున్నాడని నా ఉద్దేశం. ఏవో అందీ అందని వస్తువుకోసం తాపత్రయపడుతున్నాడని నా ఉద్దేశ్యం. ఒక "సైకియాట్రిక్ స్పెషలిస్ట్"కూడా ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. ఏది కావాలంటే అది ఇస్తూ వాడి మనసు సంతోషంగా వుంచే ప్రయత్నం చేయండి. చాలా సీరియస్ విషయమిది. వాడిప్పుడొక "మెంటల్ మార్బిడ్" పేషంట్ — ఆల్ ఒక్...."

విజయ హైదరాబాదు వచ్చినాలుగు రోజులయింది. ఒక చక్కని సాయంకాలం .వేళ — పేషంట్ల బాధలు బంధువులు వచ్చి వెళ్ళేవేళ — నర్సులు ఇంచక్కా "పాంట్రీ"లో కాస్త రెస్ట్ తీసుకునేవేళ .. రంజితం సుబ్బారావ్ స్పెషల్ రూంలోకి రాబోయి ఆగిపోయాడు. సుబ్బారావు శేషతల్పశాయిలా పడుకునివుంటే అతని నోట్లోని "విల్స్"దగ్గరకు చిరునగవుతో అగ్గిపుల్లను తీసుకు వెళ్ళే దృశ్యం కలర్‌ఫుల్‌గా కంటికింపుగా కనపడి అది వెంటనే చెరిగిపోవటం ఇష్టంలేక ....

సుబ్బారావు రెండు దమ్ములు గట్టిగా లాగేదాకవుండి నన్నగా దగ్గాడు. సుబ్బారావు గుండెలపైన తల వుంచుకుని వున్న విజయ ఉలికిపడిలేచింది.

"డిస్టర్బ్ చేశానా ?" అన్నాడు వారిద్దరి మధ్యనుంచి చూస్తూ. సుబ్బారావు చిద్విలాసంగా పొగ వదులుతూ కళ్ళలోంచి కృతజ్ఞత కురిపిస్తూ "వెల్" రంజితం! నీ ఋణం వుంచుకోనుగా!" అన్నాడు.

"వెల్ డాను కీపిటప్" .

వస్తాను నా డ్యూటీ అయిపోయిందింక" అని వెళ్ళిపోయాడు తలుపులు దగ్గరగా వేస్తూ,

"విజయా! మనం ఒకరికోసం ఒకరం సృష్టించబడ్డాం కదూ ?" అంటున్న సుబ్బారావు మాటలు వినపడ్డాయి. విజయమంచి జవాబేం వినపడలేదు గాజులశబ్దంతప్ప. వాళ్ళ గురించి తను మనసులో అనుకుంటున్నమాటలు వాళ్ళకెలా తెలిసాయా, అనుకుంటూ ముందుకు నడిచాడు రంజితం .డాక్టర్ రంజితం....సుబ్బారావుకు మరో ప్రాణం రంజితం....

•

ఏది ఏమయినా రంజితం పేరు తలుచుకోందే ఇప్పటికీ సిగరెట్ వెలిగించుకోడు సుబ్బారావు.

—"టైటిల్" కర్టసీ—'విల్స్'

అంకితం : సిగరెట్‌లో విజయలో తేల్చుకోలేని సుబ్బారావులకు.